W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

8-4-2026

వరంగల్







04

## వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ

చారిత్రక ప్రాధాన్యం గల వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14.44 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.



03

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లో విస్తృత స్థాయిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మంగళవారం ఉదయం ఎంజీఎం ఆసుపత్రి నర్సింగ్ కళాశాల వద్ద నుండి ఎంజీఎం కూడలి వరకు "ఆరోగ్యమే మహా భాగ్యం" అంశంపై నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు.



05

## నగరాభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం కీలకం

మహా వరంగల్ బ్యూరో: గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం అత్యంత కీలకమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. జర్మనీ దేశానికి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ ప్రతినిధులతో మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశంలో మేయర్, హన్మకొండ జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు.



# ఎంజీఎం ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

### వైద్య సేవలతో పాటు ఔషధాలు అందుబాటులో ఉండాలి

### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

మహా వరంగల్ బ్యూరో:

వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ దవాఖానలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై స్వయంగా సమీక్ష చేపట్టి, పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా జనరల్ ఓపీ విభాగాన్ని సందర్శించి, అక్కడ చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగుల సమస్యలను ఓర్పుతో విన్న ఎమ్మెల్యే, సేవలలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు.

05

# ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల ఆకస్మిక తనిఖీ



**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఓపీ కౌంటర్ల వద్ద సేవల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, రిజిస్టర్ల నిర్వహణపై సమీక్ష చేశారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, ఔషధాల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ రూమ్, వార్డుల తో పాటు ఇతర విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కొన్ని వార్డుల్లో స్వల్పంగా శుభ్రత లోపం గమనించిన కలెక్టర్, వెంటనే శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. వైద్య సేవల అమలు విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను సేకరించారు. వైద్య సిబ్బంది విధులకు సమయానికి హాజరు కావడంతో పాటు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రి క్యాంటీన్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా వంట నూనెను పునర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు. మొత్తం ఆసుపత్రి నిర్వహణను మరింత సమర్థవంతంగా, శుభ్రతతో నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డ్యూటీ డాక్టర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. వరంగల్ నగరంలోని ఇందిరా నగర్ (గరీబ్ నగర్) జిడబ్లుఎంసి 16వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన కలెక్టర్, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణం ఎంతవరకు పూర్తయ్యింది, ఇప్పటివరకు ఎంతమేర నిధులు విడుదలయ్యాయి అనే విషయాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాణ పనుల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 20 నుండి 26 వరకు సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించనున్న నేపథ్యంలో, లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ డి.ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టీజీ విద్య కమీషన్ 2026 నివేదికను సవరించాలి



**మహా వరంగల్ బ్యూరో:** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలోని స్థానిక సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో చర్చ- గోష్టి జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్ అధ్యక్షతననిర్వహించడం జరిగింది. ఈ చర్చ-గోష్ఠి కి హాజరైన వారు కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునారి శేషు ,వీరస్వామి యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతిఐకఫ్ రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చంద్రరావు రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ రావు, పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ డీఎస్ఏ నాయకులు శివ బిఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ బోట్ల మనోహర్ ప్రజాసంఘాల నాయకులు హంసారెడ్డి బాలికల విభాగం నాయకురాలు అంజలి,రేష్మ ఈ సందర్భంగా చర్చ-గోష్ఠికి హాజరైన వక్తలు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషన్ 2026. తెలంగాణలో విద్యా విధానాన్ని సములంగా మార్చాలని సంకల్పంతో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునురి మురళి గారు చైర్మెన్ గా ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమీషన్ ఇచ్చిన నివేదికలో ఈ క్రింది అంశాలను సవరించాలి. ప్రాథమిక విద్యలో కి.మి మీటర్, మూడు కి. మి మీటర్ మరియు ఐదు కి.మీటర్లు పరిది లో పాఠశాలలను ఏర్పాటు చేయాలి. విధ్యార్థుల సంఖ్యను ప్రాతిపాదిక చేసుకొని స్కూల్లను ఏర్పాటు చేయాలి. మండల పరిధిలో ఏర్పాటు చేయబోవు పాఠశాలల యొక్క సంఖ్య పరిమితిని తొలిగించాలి. మధ్యాహ్న భోజనము ప్రభుత్వ పాఠశాలలలో మద్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించాలి. మద్యాహ్న భోజన నిర్వహణ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి . వారినీ ప్రభుత్వమే నియమీంచాలి. అక్షయ పాత్ర అనే మద్యవర్తిత్వాన్ని తొలిగించాలి.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

## ఆరోగ్యమే మహాభాగ్యంపై అవగాహన ర్యాలీ.. ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లో విస్తృత స్థాయిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

మంగళవారం ఉదయం ఎంజీఎం ఆసుపత్రి నర్సింగ్ కళాశాల వద్ద నుండి ఎంజీఎం కూడలి వరకు "ఆరోగ్యమే మహా భాగ్యం" అంశంపై నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా అధికారులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్న ఈ ర్యాలీ ఎంజీఎం కూడలి మీదుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ వరకు కొనసాగింది. మార్గమధ్యంలో మనవహారం నిర్వహించి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని స్లోగన్ల ద్వారా ప్రజలకు, బాటసారులకు చేరవేశారు. తదనంతరం ఐఎంఏ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ టుగేదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్ అనే థీమ్ ను ప్రస్తావిస్తూ, ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధుల లేమి మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలగలిపిన సమగ్ర స్థితి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సమతుల ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను తప్పనిసరిగా అలవరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి, మిల్లెట్ ఆహారం, పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉందని, ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం వంటి పద్ధతులను అనుసరించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు, జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడ అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మిల్లెట్ ఆహారపు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ప్రజలు పోషకాహారం తీసుకోవడం అవసరమని తెలిపారు. జెడ్పీ సీఈవో రామిరెడ్డి యాక్టివ్ జీవనశైలిని అలవరచుకోవాలని సూచించగా, డీసీవో నీరజ మానసిక ఉల్లాసం శారీరక ఆరోగ్య సమతుల్యత పై అవగాహన కల్పించారు. డిహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు రసాయనాలు లేని ఆహారం, పండ్ల వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఎంజీఎం ఆసుపత్రిలో జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్ తదితరులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి అందరితో ఆరోగ్య సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ప్రాంతీయ కంటి ఆసుపత్రి సుపురింటెండెంట్స్ హరిచంద్ర రెడ్డి, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# వేయి స్తంభాల ఆలయాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ

- వరంగల్ ఈస్ట్ పరిధిలోని 14 ఆలయాల అభివృద్ధి పై దృష్టి సారించాం
- యునెస్కో గుర్తింపు లక్ష్యంగా ఆలయాల అభివృద్ధికి కృషి






**మహా వరంగల్ బ్యూరో:** చారిత్రక ప్రాధాన్యం గల వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14.44 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కేంద్ర నిధులు సాధించడం ఆనందదాయకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. పలుమార్లు కేంద్ర మంత్రులు, పురావస్తు శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ ప్రతిపాదనలు సమర్పించిన ఫలితంగానే ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ఇతర పార్టీలు కృషి చేయకుండా తామే చేశామంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వానికి గతంలో పంపిన ప్రతిపాదనల వివరాలను స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర మంత్రితో పాటు సంబంధిత అధికారులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. మొదట రూ.10 కోట్ల నిధులు కోరగా, ప్రభుత్వం చివరకు రూ.14 కోట్లకు పైగా మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నిధులను పూర్తిగా ఆలయాల అభివృద్ధి పను లకు వినియోగించనున్నట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియను త్వరలో ప్రారంభించి, వివిధ భాగాల అభివృద్ధికి తుది నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర మంత్రులు, పురావస్తు విభాగం డైరెక్టర్ జనరల్‌కు లేఖలు రాస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ఆలయ పరిసరాలను ల్యాండ్‌స్కేపింగ్ ద్వారా మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర వనరుల నుంచి తొలుత రూ.4 కోట్ల ప్రతిపాదన వచ్చినప్పటికీ, అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా నిధులు సాధించినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరిన్ని నిధులను కూడా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి యునెస్కో గుర్తింపు సాధించాలంటే వారసత్వ సంపదను పరిరక్షిస్తూ అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వరంగల్ ఈస్ట్ పరిధిలో ఉన్న సుమారు 14 ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. పార్కులు, ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా వరంగల్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ పనులు త్వరితగతిన పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తూ వరంగల్ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

## వైద్య సేవలతో పాటు ఔషధాలు అందుబాటులో ఉండాలి

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ దవాఖానలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై స్వయంగా సమీక్ష చేపట్టి, పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా జనరల్ ఓపీ విభాగాన్ని సందర్శించి, అక్కడ చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగుల సమస్యలను ఓర్పుతో విన్న ఎమ్మెల్యే, సేవలలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం విధుల్లో ఉన్న వైద్యులతో సమావేశమై, ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతపై చర్చించారు. వైద్యులు ఎదుర్కొంటున్న సవాళ్లు, అవసరమైన సిబ్బంది, పరికరాలు, ఔషధాల లభ్యత వంటి అంశాలపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. సుపరింటెండెంట్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో ఇటీవల ఆసుపత్రిలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా మెడిసిన్ విభాగంలో ఉన్న అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, తక్షణమే సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన నిధులపై సమగ్ర ప్రణాళిక రూపొందించి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. పేద ప్రజలకు ఈ దవాఖాన ఒక కల్పవృక్షంలాంటిదని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి వైద్యుడు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి రోగులకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, మందుల సరఫరా, వైద్య పరికరాల అందుబాటు, సిబ్బంది హాజరు వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సేవల నాణ్యతను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నగరాభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం కీలకం

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం అత్యంత కీలకమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. జర్మనీ దేశానికి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ ప్రతినిధులతో మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశంలో మేయర్, హన్మకొండ జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడి) ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను అధికారులు దృశ్యరూప ప్రదర్శన ద్వారా కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులకు వివరించారు. మేయర్ మాట్లాడుతూ, వరంగల్ నగరం కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే చారిత్రక ప్రాధాన్యత కలిగిన నగరమని, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. నగరాన్ని శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక మౌలిక వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో వరంగల్ నగర అభివృద్ధికి అపారమైన నిధులు కేటాయిస్తూ, నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని మేయర్ పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు స్ట్రామ్ వాటర్ డ్రైన్ ప్రాజెక్టులకు రూ. 5,725.40 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆయన సంకల్పానికి నిదర్శమని తెలిపారు. యూజీడి ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయి, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని మేయర్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు నగర పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థ అయిన కేఎఫ్‌డబ్ల్యూ సహకారంతో యూజీడి ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేయగలమని, వారి సాంకేతిక పరిజ్ఞానం మరియు అనుభవం నగరాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

